RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 01 సంచిక 437 శుక్రవారం 16 మే 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneously Published from Andhra Pradesh &Telangana



# ఖాకీల కక్కుర్తి

ఈ ఏడాది ఇప్పటి వరకు అవినీతినిరోధక శాఖ డెబ్బై కేసులు నమోదు చేసింది. వాటిలో 14 కేసుల్లో 19 అరెస్టు అయ్యారు. అరెస్టుల్లో హెూంగార్డు నుంచి డీఎస్పీ వరకు ఉన్నారు. రూ.5,000 నుంచి రూ.25,00,000 దాకా లంచం డిమాండు చేశారు. సగటున 5 రోజులకు ఒకటి చొప్పున కేసులు నమోదు అవుతున్నాయి

పరువును బజారుకీడుస్తున్న కొందరు పోలీసులు

పోలీసు శాఖకు తలనొప్పులు

అధికారులు, సిబ్బంది అడ్డగోలు చేతివాటం

70 ఏసీబీ కేసుల్లో 14 పోలీసు శాఖవే

**హైదరాబాద్**
కొందరు పోలీసులు లంచాలు తీసుకుంటూ ఆ శాఖ పరువును బజారుకు ఈడుస్తున్నారు. కొంతమంది చేస్తున్న తప్పులకు వేలాదిగా ఉన్న పోలీసులు తల వంచుకోవాల్సి పరిస్థితి ఏర్పడింది. సూర్యాపేట డీఎస్పీ పార్థసారథి, సీఐ వీరరాఘవులపై తాజాగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కేసు నమోదు చేశారు. ఈ ఉదంతం నేపథ్యంలో పోలీసుశాఖలో పెరిగిపోతున్న అడ్డగోలు వసూళ్ల బాగోతంపై చర్చ ప్రారంభమైంది.రూ.25,00,000 ఖర్చు పెట్టి పోస్టింగ్ : పోలీసు శాఖలో క్షేత్ర స్థాయి పోస్టులకు డిమాండు అధికం. లంచాల వసూళ్లకు ఎక్కువ అవకాశం ఉన్న వాటిని మంచి డబ్బు వచ్చే పోస్టులుగా వ్యవహరిస్తూ ఉంటారు. వాటి కోసం అత్యున్నత స్థాయిలో పైరవీలు

మిగతా 2లో

## మెట్రో బాదుడు షురూ



ఎల్లుండి నుంచే అమలు

రూ.10 నుంచి రూ.12కు

పెంచుతున్నట్లు వెల్లడి

గరిష్ఠ ఛార్జి రూ.60

నుంచి రూ.75కు పెంపు

2

## పర్యావరణానికి జరిగిన నష్టాన్ని పూడ్చాల్సిందే

లేదంటే సీఎస్ జైలుకే...

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై

సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

విచారణ జూలై 23కు వాయిదా

2

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పర్యావరణ నష్టం పూడ్చకపోతే సీఎస్? జైలుకు వెళ్లాల్సి ఉంటుందని ధర్మాసనం హెచ్చరించింది. సీఎస్?తో పాటు కార్యదర్శులూ జైలుకు పోవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది. పర్యావరణానికి జరిగిన నష్టాన్ని పూడ్చాల్సిందేనని స్పష్టం చేసింది.



## ఎన్డీయే సర్కార్ మైనార్టీలకు వ్యతిరేకం

ప్రైవేట్ విద్యాసంస్థల్లోనూ రిజర్వేషన్లు అమలు చేయాలి

కులగణన విషయంలో తెలంగాణ మోడల్‌ను అనుసరించాలి

కాంగ్రెస్ అగ్రనేత హుల్ గాంధీ

దేశంలోని ప్రైవేట్ విద్యాసంస్థల్లోనూ రిజర్వేషన్లు అమలు చేసేవరకూ తమ పోరాటం ఆగదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తెలిపారు. బిహార్‌లోని దర్భంగాలోని ఏర్పాటు చేసిన శిక్షా న్యాయ్ సంవాద్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి, మైనార్టీలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ వ్యవహరిస్తుందని ఆరోపించారు.

2



## రెండు వందల కోట్లతో.. కాళేశ్వరం అభివృద్ధి

గ్రీన్ చానెల్ ద్వారా నిధులు సమకూరుస్తాం

మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశాలు జారీ

పుష్కరస్నానం ఆచరిస్తే ముక్తి లభిస్తుంది: సీఎం రేవంత్ రెడ్డి.



**భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో త్రివేణీ సంగమంలో సరస్వతి పుష్కరాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.. సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు డి.శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ తదితరులు స్నానమాచరించి సరస్వతి నదికి హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. పుష్కరస్నానం చేస్తే ముక్తి లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయన్నారు. సరస్వతి పుష్కరాలు తన హయాంలో రావడం సంతోషంగా ఉందని తెలిపారు. త్వరలోనే గోదావరి, కృష్ణా పుష్కరాలు రాబోతున్నాయని, సరస్వతి పుష్కరాల ఏర్పాట్లను మోడల్‌గా తీసుకుంటామని ఆయన వివరించారు. రెండు వందల కోట్లతో కాళేశ్వరం అభివృద్ధి చేస్తామన్నారు. గ్రీన్ చానెల్ ద్వారా నిధులిస్తామని తెలిపారు. ఈ క్రమంలోనే కాళేశ్వరం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సీఎం ఆదేశాలతో సరస్వతి పుష్కరాలకు భారీ ఏర్పాట్లు చేశామన్నారు. వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా టెంట్ సిటీ ఏర్పాటు చేశామన్నారు. మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్, ఆంధ్రప్రదేశ్

మిగతా 2లో

## మీ కళ్లు మండుతున్నాయి



కలెక్టర్లతో కాళ్లు మొక్కించుకోవడం మీ దురహంకారం కాదా

అధికారం పోయే సరికి ఆత్మగౌరవం గుర్తుకు వచ్చిందా..?

మంత్రి సీతక్క

2

## దేశంలోనే మొదటిసారి

ఇందిర సౌర గిరి వికాస పథకం

గిరిజనులకు ఉపయోగకరం

సామాజిక న్యాయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది: మంత్రి జూపల్లి



2

## భారీ కుంభకోణం

కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

2



## రెండు వందల కోట్లతో కాళేశ్వరం అభివృద్ధి

నుంచి భారీగా భక్తులు తరలి వస్తున్నారన్నారు. కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి కోసం వందకోట్లు కేటాయించాలని, ఆర్థిక హబ్ గా తీర్చిదిద్దాలని, రామగిరి ఖిల్లాను టూరిజం స్పాట్ గా తీర్చిదిద్దాలని వ్యాఖ్యానించారు.అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ఆంధ్రాను మరిపించేలా పుష్కరాల ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారని తెలిపారు. నదిలో ప్లాస్టిక్ సంచులు వదలొద్దని, వచ్చే 12 రోజులు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వానికి లక్ష్మీకటాక్షం కావాలన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. దేశాన్ని ఆకర్షించేలా పుష్కరాలకు భారీ ఏర్పాట్లు చేశారని అన్నారు. సరస్వతి మాత అందరికీ విద్యాబుద్ధులు ఇవ్వాలని పొన్నం ప్రభాకర్ కోరారు.

## దేశంలోనే మొదటిసారి

**అచ్చంపేట మే 15 :** దేశంలో మొదటిసారి ప్రారంభించే ఇందిర సౌర గిరి జలవికాస పథకం గిరిజనులకు ఎంతో ఉపయోగకరమని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు అన్నారు. ఈ నెల 18న ముఖ్యమంత్రి నల్ల మల పర్యటనకు వస్తున్నందున అమ్రాబాద్ మం డల పరిధిలోని మాచారంలో ఏర్పాటు చేసిన సభ ను నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యేలు కశిరెడ్డి నారాయణ రెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ, కలెక్టర్ బదావత్ సంతోష్లు పరిశీలించారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం కోసం ప్రారంభించ నున్న ఇందిర సౌర గిరి జలవికాస పథకానికి సంబంధించి సభా వేదిక తదితర పనులను అధికారులు ఎంతో బాధ్యతాయుతంగా ని ర్వర్తిస్తున్నారు. 6లక్షల ఎకరాల గిరిజనులకు సంబంధించిన భూ ములు ఈ పథకానికి ఎంపిక కావడం వల్ల 2.10లక్షల మంది గిరి జన రైతులు లబ్ధిపొందుతారన్నారు. సభకు పెద్ద ఎత్తున అభిమా నులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. అదనపు కలెక్టర్ దేవసహాయం, జిల్లా అటవీ అధికారి రో హిత్ గోపిడి, డీటీడీవో అధికారి ఫిరంగి, పంచాయతీ అధికారి రాం మోహన్, డీఆర్డీవో పీడీ చిన్న ఓబులేసు, జిల్లా గ్రంథాలయ చైర్మ న్ రాజేందర్, అచ్చంపేట ఆర్డీవో మాధవి, నాయకులుపాల్గొన్నారు.గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం సా మాజిక న్యాయానికి కట్టుబడి ఉందని నాగర్కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి అన్నారు. మాచరం గ్రామంలో ఈ నెల 18న సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను డీసీసీ అ??ధ్యక్షుడు అచ్చంపేట ఎ మ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నా రాయణ రెడ్డితో కలిసి పర్యవేక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఎన్నో వి నూత్న పథకాలు ప్రవేశ పెట్టిన స్వర్గీయ ఇందరిగాంధీ పరిపాలన ను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్న ఇందిరా సౌర జలగిరి వికాస పథకం ఆది వాసి గిరిజనులకు వరం లాంటిదన్నారు. ఈ పథకం ద్వారా పోడు భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు సాగునీటి సమ స్య తీరుతుందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు సీఎంపై చేస్తు న్న ఆరోపణలు వారి కుటిల నితిని బయటపెడ్తుందన్నారు. వారికి ప్రజలు సరైన సమయంలో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చ రించారు. అచ్చంపేట ఎమ్మెల్యే వంశృకృష్ణ మాట్లాడుతూ నల్లమల ప్రాంతంలో సీఎం ప్రారంభించే సౌర జల గిరి వికాస పథకం దేశానికే రోల్మోడల్గా నిలుస్తుందన్నారు. నల్లమల ప్రాంతంలో పర్యాటక అభివృద్ధితో పాటు అచ్చంపేట నియోజకవ ర్గంలోని అన్ని మండలాలకు సాగునీరు అందించాలని ఎంపీ మ ల్లురవితో కలిసి సీఎంకు విన్నవించనున్నట్లు తెలిపారు. సాగునీటి పనులు కూడా త్వరలోనే ప్రారంభమవుతాయని అన్నారు. సీఎం పర్యటనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి మా ట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా సాగుతుందన్నారు. జి ల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, అచ్చంపేట ముని సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బాలజీ సింగ్, ప్రముఖ కాంట్రాక్టర్ జలందర్ రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణలో భారీ కుంభకోణం.. కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్:** రేవంత్ హయాంలో అధికారులు జైలుకు కూడా వెళ్లే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్లో ట్వీట్ చేశారు. రేవంత్ రెడ్డి దుష్ప్రవర్తనతో తెలంగాణ ప్రభుత్వ అధికారులను సుప్రీంకోర్టు హెచ్చరించిందని గుర్తుచేశారు. హెచ్సీయూ భూమిని విక్రయించడానికి రూ.10వేల కోట్ల కుంభకోణం చేశారని ఆరోపించారు. పచ్చదనాన్ని నాశనం చేయడానికి బుల్డోజర్లను మోహరించడం పర్యావరణ చట్టాలను స్పష్టంగా ఉల్లంఘించడమేనని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వం సుప్రీంకోర్టు తీసుకునే చర్యలకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. రేవంత్ ప్రభుత్వం అనాలోచిత చర్యలతో పర్యావరణానికి హాని కలిగించే ప్రమాదం ఉందని అన్నారు. కంచ గచ్చిబౌలి అడవులను తప్పనిసరిగా రక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కంచ గచ్చిబౌలి వ్యవహారంలో జరిగిన తప్పిదాలకు రేవంత్ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## ఖాకీల కక్కుర్తి...?

కూడా ఉంటాయి. గతంలో రాజకీయ నాయకులు సిఫార్సు లేఖలు ఇచ్చేవారు. విమర్శలు వెల్లువెత్తడంతో ఇప్పుడు లేఖలు తగ్గించి నోటిమాటగా చెబుతున్నారు. ఇలా వారు సిఫార్సు చేయాలంటే ఖర్చు పెట్టుకోవాల్సిందే. ఈ ఖర్చు ఎంత అన్నది ఆ పోస్టుపై ఆధారపడి ఉంటుంది.అయితే గతంలో కంటే పరిస్థితి కొంత మారినట్లు కనిపిస్తోంది. రాజకీయ నాయకులు ఎవరు సిఫార్సు చేసినా సరే సంబంధిత పోలీసుల పూర్వాపరాలు విచారణ చేస్తున్నారు. మరీ అభ్యంతరకరంగా ఉంటే ఆపేందుకు పై స్థాయిలో కనీసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. అనిశా అధికారులు కేసు నమోదు చేసిన వారిలో ఒకరు రూ.25,00,000 ఖర్చుపెట్టి పోస్టింగ్ తెచ్చుకున్నట్లు సమాచారం. రాగానే అంతకు అంత వసూలు చేయాలన్న తొందర్లో ఏసీబీకి దొరికాడు. పోస్టింగ్ కోసం పెట్టిన ఖర్చుతో పాటు తర్వాతి పోస్టింగ్ కోసం అయ్యే ఖర్చు కూడా అవకాశం ఉన్నప్పుడే సంపాదించుకోవాలని అక్రమాలకు పాల్పడుతున్నారు.

సిద్దిపేట జిల్లా మీర్దొడ్డి పోలీస్ స్టేషన్లో పని చేసే సంతోష్ కుమార్ అనే హోంగార్డు రహదారి ప్రమాదానికి సంబంధించిన వాహనాన్ని వదిలేసేందుకు రూ.10,000 లంచం తీసుకుంటూ దొరికాడు. కోరుట్ల పోలీస్ స్టేషన్లో పనిచేసే ఎస్ఐ శంకర్ నిందితునికి నోటీసు ఇవ్వడంతో సరిపెట్టేందుకు రూ.5,000 లంచం అడిగి పట్టుబడ్డాడు. పట్టుకున్న మొరం లారీని వదిలేసేందుకు భద్రాచలం సీఐ రమేష్, కానిస్టేబుల్ రామారావు రూ.20,000 లంచం తీసుకుంటూ దొరికారు.కేసు దర్యాప్తు పూర్తి అయిన తరువాత కోర్టులో దాఖలు చేసే అభియోగపత్రంలో అభియోగాల తీవ్రత తగ్గించేందుకు రూ.40,000 లంచం తీసుకుంటూ మక్తల్ సీఐ చంద్రశేఖర్, కానిస్టేబుళ్లు నర్సింహులు, శివ అనిశాకు దొరికారు. స్కానింగ్ కేంద్రంపై నమోదు అయిన కేసులో అరెస్టు చేయకుండా, నోటీసుతో సరిపెట్టేందుకు రూ.25,00,000 డిమాండు చేశారని, దాన్ని రూ.16,00,000 లక్షలకు బేరమాడారని తాజాగా సూర్యాపేట డీఎస్పీ చంద్రశేఖర్, సీఐ వీర రాఘవులపై అనిశా కేసు నమోదు చేసింది.

# కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారు..

### నిస్సిగ్గుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు
### కలెక్టర్లతో కాళ్లు మొక్కించుకోవడం
### మీ దురహంకారం కదా
### అధికారం పోయే సరికి
### ఆత్మగౌరవం గుర్తుకు వచ్చిందా..?
### మంత్రి సీతక్క



**హైదరాబాద్:** మిస్ వరల్డ్ కంటేస్టెంట్ల ములుగు, రామప్ప దేవాలయ పర్యటనను వివాదాస్పదం చేస్తున్నారని బిఆర్ఎస్పై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వార్థ రాజకీయాల కోసం ప్రతి అంశాన్నీ వక్రీకరించడం బిఆర్ఎస్కు పరిపాటిగా మారింది అంటూ ఫైర్ అయ్యారు. ప్రతి చిన్న విషయానికి తెలంగాణ సెంటిమెంటును రుద్ది తెలంగాణ ప్రతిష్టను దిగజార్చవద్దని మంత్రి సీతక్క హెచ్చరించారు.ఈ సందర్భంగా నిన్న మిస్ వరల్డ్ కాంటెస్ట్ వరంగల్ వేయి స్తంభాల గుడి, రామప్ప గుడి వద్ద హెరిటేజ్ వాక్ పర్యటన ఏర్పాట్లు చేసిన ఉన్నతాధికారులకు మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు. హెరిటేజ్ వాక్ సక్సస్ కావడంతో నేతలు కళ్లలో నిప్పులు పోసుకున్నారని, కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారని సెటైర్లు వేశారు. ఎవంక ట్రంప్ వచ్చినప్పుడు తోక పట్టుకొని తిరిగిన నాయకుడు.. ఎలాంటి సంస్కృతి సంప్రదాయాలు పాటించారో అందరికీ తెలుసన్నారు.గుళ్లలోకి కాళ్ళు కడుక్కొని వెళ్ళడం గిరిజన సంప్రదాయం.. అదే అక్కడ పాటించారు. అందులో ఒక ఈవెంట్ మేనేజ్మెంట్ అమ్మాయి కాళ్ళకు నీళ్ళు పోసింది. దానిని పట్టుకొని తెలంగాణ ప్రభుత్వం చేసిందని బద్నాం చేస్తున్నారని, నిస్సిగ్గుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రభుత్వం కాళ్ళు కడిగితే అందరి కాళ్ళు కడిగించాలి కదా.. దానిని ప్రభుత్వానికి అంటగట్టడం సిగ్గు అనిపించడం లేదా? కవితమ్మ కాళ్ళ దగ్గర కలెక్టర్ను కూర్చోబెట్టినప్పుడు.. కేసీఆర్ కలెక్టర్లతో కాళ్ళు మొక్కించుకోవడం మీ దురహంకారం కదా.. దానికి వ్యతిరేకంగానే కదా ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టారు. తెలంగాణ ఆత్మగౌరవం గురించి మాట్లాడే అర్హత మీకుందా..? అంటూ నిప్పులు చెరిగారు.ఈమధ్య సబితా ఇంద్ర రెడ్డి ములుగు మీద పచ్చి అబద్ధాలు చెబుతున్నారని, ఆమె మంత్రిగా ఉన్నప్పుడు ఏం మానవత్వం చూపిందో తెలుసని.. అబద్ధాలు కాకుండా వాస్తవాలు మాట్లాడితే బాగుంటుందని సూచించారు. అబద్ధాలకు అంబాసిడర్ గా సబితమ్మ మారకూడదన్నారు. అధికారం పోయాక.. ప్రజలు, ఆత్మగౌరవం మీకు గుర్తుకు వచ్చిందా..? అని ప్రశ్నించారు.

# కంచ గచ్చిబౌలి భూముల కేసు.. సుప్రీం కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** కంచ గచ్చిబౌలి భూముల కేసు లో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దీనిపై గురువారం విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయ్ ధర్మాసనం కంచ గచ్చిబౌలి భూముల్లో అడవులను పునరుద్ధరించాలని మరో మారు స్పష్టం చేసింది. పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోకపోతే సీఎస్ తో సహా అధికారులు అక్కడే ఏర్పాటు చేయబోయే తాత్కాలిక జైలుకు వెళతారని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ స్పష్టం చేశారు. కాగా సీఈసీ దాఖలు చేసిన అఫిడవిట్పై కౌంటర్ వేసేందుకు కొంత సమయం కావాలని తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టును కోరింది. దీంతో జులై 23వ తేదీలోపు గతంలో ఉన్నట్లుగా అక్కడ పర్యావరణాన్ని పునరుద్ధరించాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంటూ తదుపరి విచారణ జులై 23 వ తేదీకి వాయిదా వేసింది.



# ఎన్డీయే సర్కార్ మైనార్టీలకు వ్యతిరేకం

**బీహార్:** దేశంలోని ప్రైవేట్ విద్యాసంస్థల్లోనూ రిజర్వేషన్లు అమలు చేసేవరకూ తమ పోరాటం ఆగదని కాంగ్రెస్? నేత రాహుల్ గాంధీ తెలిపారు. కులగణన విషయంలో తెలంగాణ మోడల్ను అనుసరించాలని కేంద్రానికి సూచించారు. బిహార్లోని దర్భంగాలోని ఏర్పాటు చేసిన శిక్షా న్యాయ్ సంవాద్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి, మైనార్టీలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ వ్యవహరిస్తుందని ఆరోపించారు. బిహార్లో అధికారంలో ఉన్న జేడీయూ-బీజేపీ సర్కార్పై రాహుల్ గాంధీ నిప్పులు చెరిగారు. ఇక్కడ ఉన్న ప్రభుత్వాన్ని డబుల్ ఇంజిన్ డోకేబాడ్ సర్కార్గా అభివర్ణించారు. బిహార్ పోలీసులు తనను నియంత్రించవచ్చని కానీ, తన వెనుక ఉన్న యావత్ దేశ యువతను ఆపలేరని చెప్పారు.“బిహార్ పోలీసులు నన్ను ఆపేందుకు ప్రయత్నించారు. కానీ, మైనార్టీలు నాకు ఇచ్చిన శక్తి వల్ల అడ్డుకోలేకపోయారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని చాలా రోజుల నుంచి ప్రధాని మోదీని డిమాండ్ చేస్తున్నాం. చివరకు మా ఒత్తిళ్లకు తగ్గి కులగణనకు ఆదేశించారు. ఆయన ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి, మైనార్టీలకు వ్యతిరేకం. మండిపడ్డారు. ఇది పూర్తిగా అదానీ-అంబానీ ప్రభుత్వం. మీది కాదు.అంటూ నిప్పులు చెరిగారు. అంతకుముందు దర్భంగాలోని అంబేద్కర్ హాస్టల్కు వెళ్తున్న రాహుల్ గాంధీని పోలీసులు అడ్డుకున్నారు. అక్కడ ఉన్న విద్యార్థులతో సమావేశం అయ్యేందుకు వెళ్తుండగా రాహుల్?కాన్వాయ్ను ఆపివేశారు అధికారులు. దీంతో ఆయన కారు దిగి నడుస్తూ అంబేద్కర్ హాస్టల్ వద్దకు చేరుకున్నారు. రాహుల్ను విద్యార్థులతో కలవకుండా ఎన్డీయే ప్రభుత్వం అడ్డుకుంటుందని సర్కార్కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నిరసన తెలిపింది. చివరి నిమిషంలో అనుమతులు రద్దు చేసిందని, ఇదంతా ముందస్తు కుట్ర అని ఆరోపించారు.ఈ క్రమంలోనే ఎక్స్ వేదికగా ఫైర్ అయ్యారు రాహుల్. రాష్ట్రంలో మాట్లాడడం కూడా నేరంగా మారిందా అని ముఖ్యమంత్రి నితీశ్ కుమార్నుప్రశ్నించారు.

ఎన్డీయే నేతృత్వంలోని డబుల్ ఇంజిన్ డోకేబాజ్ సర్కార్ అంబేద్కర్ హాస్టల్లోని దళిత, బలహీన వర్గాల విద్యార్థులను కలవనివ్వట్లేదని అన్నారు. దేశంలో రాజ్యాంగం ద్వారా ప్రజస్వామ్య వ్యవస్థ నడుస్తోందని, నియంతృత్వం కాదని చెప్పారు. సామాజిక న్యాయం, విద్యపై జరిగే పోరాటంలో తమ గొంతును ఎవరూ నొక్కలేరని తెలిపారు.

## మెట్రో బాదుడు షురూ...

**హైదరాబాద్** మెట్రో రైళ్లలో పెరిగిన ఛార్జీలు ఈనెల 17వ తేదీ నుంచి అమలులోకి రానున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. మెట్రో రైలు కనీస ఛార్జి రూ.10 నుంచి రూ.12కు పెంచారు. అంటే రూ.2 పెరిగింది. గరిష్ఠ ఛార్జి విషయానికి వస్తే రూ.60 నుంచి రూ.75కు పెరిగింది. అంటే రూ.15 పెంచినట్లు హైదరాబాద్ మెట్రో రైల్ ప్రకటించింది.

మెట్రో రైలు కనీస ఛార్జి రూ.10 నుంచి రూ.12కు పెంపు
మెట్రో రైలు గరిష్ఠ ఛార్జి రూ.60 నుంచి రూ.75కు పెంపు

మెట్రో ఛార్జీలు: మొదటి 2 స్టాపుల వరకు రూ.12 ఛార్జి
మెట్రో ఛార్జీలు: 2 నుంచి 4 స్టాపుల వరకు రూ.18 ఛార్జి
మెట్రో ఛార్జీలు: 4 నుంచి 6 స్టాపుల వరకు రూ.30 ఛార్జి
మెట్రో ఛార్జీలు: 6 నుంచి 9 స్టాపుల వరకు రూ.40 ఛార్జి
మెట్రో ఛార్జీలు: 9 నుంచి 12 స్టాపుల వరకు రూ.50 ఛార్జి
మెట్రో ఛార్జీలు: 12 నుంచి 15 స్టాపుల వరకు రూ.55 ఛార్జి
మెట్రో ఛార్జీలు: 15 నుంచి 18 స్టాపుల వరకు రూ.60 ఛార్జి
మెట్రో ఛార్జీలు: 18 నుంచి 21 స్టాపుల వరకు రూ.66 ఛార్జి
మెట్రో ఛార్జీలు: 21 నుంచి 24 స్టాపుల వరకు రూ.70 ఛార్జి

# చెల్పూర్ హైస్కూలు గ్రౌండ్లో రబ్బి ఆటల పోటీలు







## -కరీంనగర్ జిల్లా రబ్బి కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభంచారు


హుజురాబాద్ //మన ప్రజాప్రతినిధి మే 15: రబ్బి ఆటల పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ పి.ఈ.టిలు సారయ్య సార్,రాజిరెడ్డి పాల్గొనగా గౌరవ అతిథులుగా శిరీష ఆకినపెల్లి పాల్గొన్నారు. రబ్బి జిల్లా ప్రెసిడెంట్ చిరంజీవి అదేవిధంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నిరంజన్ ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు,శిరీష గారు మాట్లాడుతూ విద్యార్థులు తమ ఉన్నతమైన భవిష్యత్తును పొందడం కోసము శారీరక మరియు మానసిక దృఢత్వం అవసరమని అన్నారు ఈకార్యక్రమాన్ని ముందుండి నడిపిస్తున్న రబ్బి ప్రధాన కార్యదర్శి నిరంజన్ మరియు చెల్పూర్ హైస్కూల్ పి.ఇ.టి శ్రీనివాస్ గారికి విద్యార్థుల తరపున,వారి తల్లిదండ్రుల తరపున కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో గ్రామ యువత ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



మన ప్రజాప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 15:చేగుంట మండలం కర్నాల పల్లి గ్రామానికి చెందిన గొల్ల యాదగిరి (50) భార్య కిష్టమ్మతో కలిసి తన ద్విచక్ర వాహనం టీవీఎస్ ఎక్సెల్ పై తూప్రాన్ లోని తమ బంధువులు ఇంటికి వెళ్తూ తిరుగు ప్రయాణంలో మాసాయిపేట్ మండలంలోని బొమ్మారం గేట్ సమీపంలో తన టీవీఎస్ ఎక్సెల్ అదుపుతప్పి పడిపోయారు, ఈ ప్రమాదంలో గొల్ల యాదగిరి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, బుధవారం రాత్రి చనిపోయారు, అతని భార్య కిష్టమ్మకు కుడికాలు విరిగిందని, ఈ మెరక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు చేగుంట ఎస్సై జి, చైతన్ కుమార్ రెడ్డి తెలిపారు

# సిబిల్ స్కోర్ కు రాజీవ్ యువ వికాసం ఎంపికకు సంబంధం లేదు



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట, మే15:-సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రెటరీ ఎర్రబోలు రాజా రెడ్డి ... సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రటరీ ఎర్రబోలు రాజా రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని ఏ ఒక్క నిరుద్యోగికి ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకపోవడమే కాక, యువతకు ప్రభుత్వం తరఫున ఏమాత్రం లబ్ది చేకూరలేదని, కానీ ఇందిరమ్మ రాజ్యంలో యువత స్వయం ఉపాధితో కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ఉపముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో యువతకు స్వయం ఉపాధి కోసం తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపిక సిబిల్ స్కోర్ ఆధారంగా జరుగుతుందని కొంతమంది దుష్ట శక్తులు చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని తేల్చి చెప్పారు. అదేవిధంగా రాష్ట్రంలో నిరుద్యోగులకు వరంగా రాజీవ్ యువ వికాసం పథకం తీసుకువచ్చాం. ప్రతిపక్షాలు రాజకీయాల కోసం యువత జీవితాలతో ఆడుకోవద్దు. అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా మరియు వేగంగా జరుగుతుంది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2వ తేదీ నుంచి నియోజకవర్గాల వారిగా శాంక్షన్ లెటర్ల పంపిణీ జరుగుతుంది. అభ్యర్థులు ధైర్యంగా ఉండండి తప్పుడు ప్రచారాలను నమ్మకండని అన్నారు.

# యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్



మనప్రజాప్రతినిధి//చేగుంట మే 15:విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయడానికే ప్రభుత్వం యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపులు నిర్వహించినట్టు మండల విద్యాధికారి నీరజ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన యంగ్ ఇండియా సమ్మర్ ముగింపు క్యాంపులో ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థులకు, యోగ, అల్లికలు, డాన్స్, పెయింటింగ్, నేర్చుకోవడం జరిగిందని, హాజరైన విద్యార్థులకు స్నాక్స్ అందించడం జరిగిందని, విద్యార్థుల్లో ఉన్నటువంటి సృజనాత్మకతను వెలికి తీయడానికి యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ ఉపయోగపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘసంస్కర్త అయిత పరంజ్యోతి పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పరంజ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన ఈ విధమైన క్యాంపుల్లో విద్యార్థులు పాల్గొని మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించారని ఈ క్యాంపులో నేర్చుకున్న ప్రతి ఒక్కటి ఫీచర్లో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం రఘుపతి, ఎం ఐ ఎస్ వినోద, శిక్షకులు కరణం శ్రీదేవి, గీత, రేణుక, తదితరులు పాల్గొన్నారు

# కండె రాజుకు నివాళులు అర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



హుజురాబాద్ //మనప్రజాప్రతినిధి మే 15:హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామానికి చెందిన నిరుపేద ఆటోడ్రైవర్ కండె రాజు ( 30) బుధవారం అకస్మాత్తుగా అస్వస్థతకు గురై గుండెపోటుతో మరణించాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తడికమళ్ళ శేఖర్, మహాజన సోషలిస్ట్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్,బిఎస్పి మండల నాయకులు కండె తిరుపతి గురువారం సిర్సపల్లి వెళ్లి కండె రాజు భౌతిక దేహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. కుటుంబానికి రాజు పెద్దదిక్కుగా ఉండి ఆటో నడుపుకుంటూ తన భార్య,ఇద్దరు చిన్న పిల్లలను,వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పోషిస్తూ జీవనం గడుపుతున్నాడు రాజు అకస్మాత్తుగా మరణించడం వల్ల దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న కుటుంబ సభ్యులను ఎమ్మార్పీఎస్, బియస్పి నాయకులు పరామర్శించి మనోధైర్యం కల్పించారు. రాజు మరణించడం కుటుంబానికి తీరని లోటని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

# వేసవి దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ ,నిమ్మరసం పంపిణీ





సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మే 15.: దాతృత్వ గుణం అలవర్చుకున్న ఈ నిరుపేద చిన్నారులు వేసవి సెలవుల్లో నిమ్మరసం, మజ్జిగ ఇచ్చి దాహార్తిని తీర్చేందుకు తమ వంతు కృషి చేస్తున్నారు.. స్థానిక గాంధీ నగర్ కు చెందిన (విశ్వశాంతి స్కూల్) 3,4, 5, 6 తరగతుల చిన్నారులు తమ వీధిలో రోడ్డు వెంట కర్రలతో ఓ చిన్న పందిరిలా ఏర్పాటు చేసి దానిపై పట్టాలు కప్పారు. తమ వద్ద గల పాకెట్ మనీతో బుధవారం పెరుగు కొనుగోలు చేసి దానితో మజ్జిగ తయారు చేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని బుధవారం అటుగా వెళ్లే పారిశుద్ధ్య కార్మికులు, పాదచారులకు మధ్యాహ్నం వేళ మజ్జిగ అందజేసి దాహార్తిని తీర్చారు. చిన్నారుల దాతృత్వాన్ని గుర్తించి వారిని అభినందిస్తూ విశ్వశాంతి పాఠశాల ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు , సత్యనారాయణ కొంత విరాళాన్ని అందజేశారు. ఆ మొత్తంతో నిమ్మకాయల రసం తయారు చేసి గురువారం మధ్యాహ్నం అటుగా వెళ్లే వారి దాహర్తిని తీర్చారు. మీకు ఈ ఆలోచన ఎందుకు కలిగిందని కొందరు అడగ్గా..గత ఏడాది గోదావరి , మున్నేరు వరద బాధితులకు పాఠశాలలో తమ తోటి విద్యార్థులతో కలిసి బియ్యం, డబ్బులు అందజేయడం జరిగిందని ఆ స్ఫూర్తితో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.కార్యక్రమంలో చిన్నారులు కృతిక్ , వర్ధిని, , అజయ్, సంజయ్, రీణ వర్షిని, హర్షిని ,సారిక, విశ్వశాంతి టీచర్ మణి పాల్గొన్నారు.

# పెద్ద అడిచర్లపల్లి నూతన ఎమ్మార్వో గా జయశ్రీ




మనప్రజాప్రతినిధి//దేవరకొండ, మే14:నల్గొండ జిల్లా పెద్దఆదిశర్లపల్లి మండలం నూతన ఎమ్మార్వోగా వి.జయశ్రీ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈమె హాలియా మండలంలో పనిచేసి బదిలీపై ఇక్కడికి రావడం జరిగినది అని గతంలో ఇదే మండలంలో పనిచేసిన శ్రీనివాసరావు కలెక్టర్ ఆఫీస్ కి అటాచ్ చేసినారు అని తెలిపారు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మార్వో కి ఆఫీస్ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.

# ఇటికాలపల్లి గ్రామంలో వ్యక్తిపై దాడి





మన ప్రజాప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం: జనగామ జిల్లా,బచ్చన్నపేట మండలం,ఇటికాల పల్లి గ్రామానికి చెందిన కాసా ఐలయ్య నర్సయ్య ,వ్యవసాయ భూమిని అదే గ్రామానికి చెందిన బియ్య లింగయ్య చంద్రయ్య,అను వ్యక్తి దౌర్జన్యంతో అక్రమంగా ఆక్రమించి,ఆ భూమిలో గల చెట్లను బుధవారం రోజు నరికి వేయడం జరిగింది,ఆ సమయంలో కాసా ఐలయ్య,నా భూమిలో మీరు చెట్లను నరకడం చట్ట ప్రకారం సరైనది కాదు అని అడ్డుకోగ,బియ్య లింగయ్య అను వ్యక్తీ అదే చెట్లను నరికే గొడ్డలితో కాసా ఐలయ్య మీద దాడి చేసి దుర్భరమైన మాటలతో మిమ్మల్ని చంపేస్తా అని బెదిరిస్తూ బయభ్రాంతులకు గురి చెయ్యడం జరిగింది,వెంటనే తను ప్రాణబయం తో అక్కడి నుండి తప్పించుకొని తన భార్యకు ఫోన్ చేసి అక్కడ జరిగిన విషయం తెలిపిన అనంతరం,అతని భార్య 100 కి ఫోన్ చేసి పోలీస్ సిబ్బందిని సంప్రదించగా,108 అంబులెన్స్ సహాయంతో దగ్గర్లో ఉన్న ఏరియా ఆసుపత్రి జనగామ కి తీసుకెల్లడం జరిగింది,ప్రస్తుతం కాసా ఐలయ్య అనే వ్యక్తి జనగామ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసికొని దర్యాప్తు చేస్తున్నారు

# హైవే రోడ్ పనులు పరిశీలన



సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మే 15:ఖమ్మం జిల్లా 15-05-25(గురువారం )- సత్తుపల్లి నియోజకవర్గం - వేంసూరు మండలం, లింగపాలెం హైవే రోడ్ ఎగ్జిట్ నుండి కల్లూరు మండలం, లింగాల హైవే రోడ్ ఎగ్జిట్ వరకు హైవే రోడ్ పనులను పరిశీలించారు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు మరియు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్... ఈ సందర్భంగా తుమ్మల మీడియా సమావేశం లో మాట్లాడుతూ దేశ చరిత్రలో నే ఒక నియోజకవర్గం లో హైవే రోడ్ పై మూడు (3) ఎగ్జిట్ రోడ్ లు ఇవ్వటం ఇదే ప్రధమం అని ఆ ఘనత మీ సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్టా రాగమయి కి, సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలకు దక్కుతుంది అని తెలిపారు.. రైతుల కోసం అన్ని ప్రాంతాల్లో ఎగ్జిట్ పోల్ లు ఇవ్వాలి అని అధికారులకు తెలిపారు.. జులై 2 వ తారీకు కల్లా హైవే రోడ్ పనులు పూర్తి చెయ్యలి అని తెలిపారు.. సత్తుపల్లి నియోజకవర్గం మట్టా రాగమయి మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం లో హైవే పై 3 ఎగ్జిట్ లు ఇచ్చినందుకు ధన్యవాదములు తెలిపారు.. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు ,,శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దంపతులు... రాష్ట్ర తుమ్మల తో కలిసి హైవే రోడ్ పనులు పరిశీలించి, సత్తుపల్లి నియోజకవర్గం రైతు సోదరులతో మాట్లాడారు... అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి కి, డాక్టర్ మట్టా దయానంద్ కి రైతు సోదరులు సన్మానించటం జరిగింది... ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ శ్రీ రావి నాగేశ్వరావు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు,సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ లు, సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...



# అసంపూర్తిగా బ్రిడ్జిలు
## పట్టించుకోని అధికారులు

మన ప్రజాప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 15:చేగుంట మండలం పరిదిలోని రాంపూర్, నుండి దౌల్తాబాద్ వరకు వెళ్లే రహదారి కోసం గొల్లపల్లి గ్రామానికి సమీపంలో గత ఆర్నెల క్రితం బ్రిడ్జి నిర్మాణం కోసం రోడ్డు మధ్యలో గుంతను తవ్వారు, గుంత చుట్టూ ఎలాంటి భారీ గేట్లు ఏర్పాటు చేయలేదు, ఇటు నిర్మాణం పూర్తికాక మధ్యలోనే కాంట్రాక్టు పని ఆపేయడం వల్ల గొల్లపల్లి గ్రామానికి రాత్రివేళ వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి పరిస్థితి వస్తుంది, కాంట్రాక్ట్ కు ప్రజలు ఫోన్ చేస్తే మాకు బిల్లులు రావడం లేదు దీనివల్ల పనులు ఆపివేయడం జరిగిందని అంటున్నారు, మీరు ఏఈ, డిఈ, అడగండి మమ్ములను ఫోన్ చేసి ఇబ్బంది పెట్టకండి అని అంటున్నారు, గత నెలలో రెండు మూడు ప్రమాదాలు జరిగిన కూడా అధికారులు స్పందించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా అధికారులు,నాయకులు,స్పందించి బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేయాలని గొల్లపల్లి గ్రామస్తులు కోరుతున్నారు





# వగలబోయిన యాదగిరి గౌడ్ కష్టపడే వ్యక్తి

మనప్రజాప్రతినిధి//జనగామ: తరిగొప్పుల మండల కేంద్రంలోని తరిగొప్పుల గ్రామ శివారు లో గల నల్ల పోచమ్మ దేవాలయం దగ్గర నిన్నటి రోజున కాంగ్రెస్ పార్టీ గ్రామ ముఖ్య కార్యకర్తల అభివృద్ధి పనుల గురించి సమావేశం అని చెప్పి.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత టిఆర్ఎస్ పార్టీ నుండి వచ్చిన కొంతమంది నాయకుల సహకారంతో ఏర్పాటు చేసిన సమావేశంలో, కాంగ్రెస్ పార్టీలో ఉంటూ టిఆర్ఎస్ మరియు బిజెపి పార్టీలకు తొత్తులుగా వ్యవహరిస్తున్నటువంటి కొంతమంది నాయకులు మాట్లాడినటువంటి తప్పుడు ఆరోపణలపై ఈరోజు తరిగొప్పుల మండల కేంద్రంలోని అంగడి ఆవరణంలో తరిగొప్పుల మండల కేంద్రంలో గల 14 గ్రామాల గ్రామశాఖల అధ్యక్షులు,మరియు సీనియర్ నాయకుల, మండల ఉపాధ్యక్షులు, మండల యువజన అధ్యక్షుడు, జిల్లా కార్యదర్శి, మాజీ సర్పంచులు,యువజన నాయకుల, ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నిన్నటి రోజున తరిగొప్పుల మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్ పై చేసినటువంటి తప్పుడు వాక్యాలను మండల కేంద్రంలోని అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు పూర్తిగా ఖండించడం జరిగినది.అదేవిధంగా నిన్నటి రోజున ఏర్పాటు చేసిన సమావేశంలో కొంతమంది నాయకులు మాట్లాడినటువంటి మాటలు తమను తీవ్రంగా ఆవేదనకు గురి చేసే విధంగా ఉన్నాయని, తరిగొప్పుల గ్రామానికి చెందినటువంటి నాయకులే మండల అధ్యక్షులుగా వ్యవహరించాలని ఒక మొండి వైఖరిని.తరిగొప్పుల గ్రామానికి చెందినటువంటి కొంతమంది కోవర్ట్ నాయకులు పొన్నాల లక్ష్మయ్య శిష్యులు మాట్లాడినటువంటి మాటలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ తరిగొప్పుల మండల కేంద్రం అనేది చుట్టూ ఉన్న 14 గ్రామాల ద్వారానే మండలం ఏర్పడిందని ఆ గ్రామాల సహకారంతోటే ఈరోజు తరిగొప్పుల మండలం ఆవిర్భవించిందని అట్టి విషయాన్ని మరిచిపోయి,ఆనాడు తరిగొప్పుల మండలం ఏర్పాటు అవ్వడానికి చుట్టూ ఉన్న కూటిగల్లు, శ్రీపతి పల్లి, గండిరామారం, గ్రామాలు మన మండలంలో చేరడానికి రాకపోతే అప్పుడు పోతారం గ్రామంలో సర్పంచిగా ఉన్న ప్రస్తుత మండల అధ్యక్షుడు యాదగిరి గౌడ్ తీర్మానం ఇచ్చినటువంటి వ్యక్తి వల్లే మన మండలం ఏర్పడడానికి ముఖ్యమైన వ్యక్తి వగలబోయిన యాదగిరి గౌడ్ ని గ్రహించాలని, అదేవిధంగా యాదగిరి ఎలక్షన్స్ సమయంలో తాను చేసినటువంటి కార్యక్రమాలను, అదేవిధంగా తన సొంత డబ్బులతో పార్టీ కోసం ఖర్చు పెట్టాడు ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించిన విధానాన్ని బట్టి, మరియు కాంగ్రెస్ పార్టీ యొక్క ఆరు గ్యారెంటీలను ప్రచారం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లిన విధానము తాను చేసిన పనిని గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనకి మండల అధ్యక్ష పదవిని ఇవ్వడం జరిగినది. ప్రతాప్ రెడ్డి సూచించినటువంటి వ్యక్తుల ఓటమి కోసం కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పొన్నాల లక్ష్మయ్య కి మరియు అదేవిధంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తున్నటువంటి కోవర్టు లు చేస్తున్న దుష్ప్రచారాలను పూర్తిగా ఖండించడం జరిగినది. ఒక సంవత్సరం కాలంలోనే తరిగొప్పుల మండల కేంద్రానికి కొమ్మూరి ప్రతాపరెడ్డి సహకారంతో నాలుగు కోట్ల విలువగల అభివృద్ధి పనులు తీసుకొచ్చి మండల అభివృద్ధికి పాటుపడుతున్నటువంటి వ్యక్తి అన్నారు,తరిగొప్పుల మండల అధ్యక్షులుగా కొనసాగించాలని ఇట్టి తీర్మానాన్ని డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి కి పంపించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని 14 గ్రామల గ్రామ శాఖ అధ్యక్షులు మరియు 14 గ్రామ శాఖలో గల సీనియర్ నాయకులు, మండల కమిటీ ఉపాధ్యక్షులు, మండల యువజన అధ్యక్షుడు ,సోషల్ మీడియా గ్రామ శాఖ కన్వీనర్లు, యువజన నాయకులు మాజీ సర్పంచులు,వార్డు మెంబర్లు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# గ్యాస్ వినియోగదారులకు
## నాణ్యమైన సేవలు అందించాలి

హుజురాబాద్// మన ప్రజా ప్రతినిధి మే 15: -పి.వి. మదన్ మోహన్.-తెలంగాణ గ్యాస్ డీలర్ల సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి అంబుజా గ్యాస్ మేనేజింగ్ పార్టనర్.హుజురాబాద్‌లోని అంబుజా గ్యాస్ ఏజెన్సీలో 36వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సమావేశంలో పి.వి. మదన్ మోహన్ మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన సేవలందించినపుడే సంస్థతో వారి అనుబంధం బలపడుతుందని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1989 మే 15న అతి కొద్ది మంది కస్టమర్లతో ప్రారంభమైన సంస్థ, ప్రజల మద్దతుతో మూడు దశాబ్దాల్లో దాదాపు 26,000 మందికి పైగా ఇండేన్ వినియోగదారులకు సేవలందించే స్థాయికి ఎదిగిందన్నారు. విభిన్న మనస్తత్వం గల వినియోగదారులను తృప్తిపరిచేలా ఎల్లప్పుడూ విద్యుత్ వేగంతో స్పందించడమే విజయానికి మూలం అన్నారు.భద్రతా చర్యలు పై అవగాహన:గ్యాస్ ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు పలు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. సిలిండర్ డెలివరీకి ముందు పీడీసీ తనిఖీలు నిర్వహించడం, రబ్బరు ట్యూబ్ లలో లోపాల పర్యవేక్షణ వంటి చర్యలు చేపడుతున్నామని వివరించారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు బేసిక్ సేఫ్టీ చెక్ కార్యక్రమాలు నిర్వహించి, గ్యాస్ వినియోగం, లీకేజీల సమయంలో స్పందనకు అవసరమైన సమాచారాన్ని వినియోగదారులకు అందించినట్టు తెలిపారు. 1906 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయడం లాంటి అంశాలపై అవగాహన కల్పించామన్నారు.ఈకేవైసి మరియు భద్రతాపరమైన సూచనలు:వినియోగదారులు గ్యాస్ సబ్సిడీ కోసం తప్పనిసరిగా ఈ కే వైసీ పూర్తి చేయాలని, నాణ్యమైన రబ్బరు ట్యూబులు వాడకపోతే ప్రమాద భీమా వర్తించదని హెచ్చరించారు. ఆయిల్ కంపెనీలు ఐదు సంవత్సరాల కాలం పాటు ఉపయోగించగలిగే రబ్బరు ట్యూబులను అందుబాటులోకి తెచ్చాయని, అవే వాడాలని సూచించారు. కాలం చెల్లిన ట్యూబులను వాడే వినియోగదారుల వివరాలను బిల్లుపై చూపిస్తున్నామని తెలిపారు. సిలిండర్ డెలివరీకి వినియోగదారులు ఓటిపి చెబితే మాత్రమే అందించే విధానం అమలులో ఉందన్నారు. రీఫిల్ బుకింగ్ కోసం వాట్సాప్ నంబర్ 8454955555 ఉపయోగించాలని సూచించారు.సురక్షిత వంటగదికి సూచనలు:వంట పనులు పూర్తైన వెంటనే స్టౌ రెగ్యులేటర్ నాబ్ ఆఫ్ చేయాలని, గ్యాస్ ప్లాట్‌ఫాం ఉండాలని, గాలి వెలుపలికి వెళ్లేందుకు వంటగదిలో సరైన వెంటిలేషన్ ఉండాలని, మండే వస్తువులు వంటగదిలో ఉంచకూడదని స్పష్టం చేశారు. ప్రజలపై ఆర్థిక భారం పడకూడదన్న దృష్టితో రూ.920కి సిలిండర్ అందిస్తున్నామని, మార్కెట్‌లో ఇది రూ.1400కి పైగానే ఉంటుందని చెప్పారు. అవసరాన్ని బట్టి మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు.అవసరమైన భద్రతా సూచనలతోపాటు, కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. సిబ్బందిని కండువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ దేవేందర్ రెడ్డి, సీనియర్ కస్టమర్లు గోపాల్ రెడ్డి, కరాటే రమేశ్, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.స్టాఫ్ సభ్యులుగా పవన్, శరత్, భరత్, భరత్ రెడ్డి, సరిత, కనుకయ్య, భాస్కర్, సురేశ్, ప్రభు, దామోదర్, ప్రశాంత్, కుమార్, సాగర్, నర్సయ్య, రాంబాబు, సీను, రాజు, హరిష్, కమలాకర్, అనిల్, ప్రేమ్ చిన్న, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.





# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిద్దాం...

సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మే 15:-ఐ.ఎన్.టి.యుఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్.డి.ఏ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మిక హక్కులను కాలరాసి కార్మికులను తిరిగి బానిసలుగా మార్చేలా కుట్రలు పన్నుతున్నదని సత్తుపల్లి ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ అన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మికుల సమ్మె హక్కును భగ్నం చేయడం , బోనస్ యాక్టును రద్దు చేయడం , గ్రాట్యుటీ చట్టాన్ని యజమాన్యానికి అనుకూలంగా మార్చడం , కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా చేయడం , ఉద్యోగులకు కనీస సౌకర్యాలను కల్పించకపోవడం , యాజమాన్యాలకే నిర్ణయాధికారం ఉండడం , కార్మిక సంఘాలను నిర్వీర్యం చేయడం వంటి కుట్రలను పన్నుతున్నదని క్రాంతి కుమార్ అన్నారు.ఇప్పటికే 12 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టాలని ప్రయత్నించడం , ఇలాంటి కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా జాతీయ కార్మిక సంఘాలు మే 20న సార్వత్రిక ఒక రోజు సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. జాతీయ స్థాయిలో ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవరెడ్డి , ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ , రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ మరియు ఐ.ఎన్.టి.యు.సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ నాయకత్వంలో ఐఎన్టియుసి దేశవ్యాప్త సమ్మెకు పూర్తి మద్దతును ప్రకటిస్తున్నదని తెలియజేశారు.కార్మికులంతా ఐకమత్యంతో ఉండి ఈ సమ్మెను విజయవంతం చేయవలసిన అవసరం ఉందన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించడని వ్యతిరేకించడం తో పాటుగా , సింగరేణిలో నూతనంగా బొగ్గు గనులు ఏర్పాటు చేయాలని , పెర్క్స్ పై విధిస్తున్న ఇన్కమ్ టాక్స్ ను తిరిగి కార్మికులకు యాజమాన్యం చెల్లించాలని , కార్మికులకు కనీస పెన్షన్ ఇవ్వాలని తదితర డిమాండ్ల తో ఈ సమ్మెకు జాతీయ సంఘాలు పిలుపునిచ్చాయి. కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి దేశ జీడీపీ వృద్ధిలో తమ వంతుగా కీలక పాత్ర పోషిస్తున్న దేశ కార్మిక శక్తిని కాపాడుకోవడానికి , కార్మికుల కుటుంబాలను నిలబెట్టుకోవడానికి , మే 20 న చేస్తున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు.అదేవిధంగా కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ నేతృత్వంలోని ఎన్.డి.ఏ ప్రభుత్వం సింగరేణి బొగ్గు బ్లాక్ లను వేలం పాటలో పెట్టి ఇప్పటికే రెండు మూడు బ్లాకులను ప్రైవేటు వారికి కట్టబెట్టింది. ఇప్పటికైనా కార్మిక వర్గం అంతా ఐకమత్యంతో ఉండి సింగరేణి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని గ్రహించాలి.136 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాల వల్ల సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మికులంతా ఐక్యంగా పోరాడవలసిన అవసరం ఉన్నదని అందులో భాగంగా మే 20న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయవలసిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కార్మికుల పక్షాన ఐఎన్టియుసి యూనియన్ ఎల్లప్పుడు పోరాటం చేస్తుందని తెలిపారు.



# కార్యాలయాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో మరియు పోలీస్ అధికారులు జిల్లా పోలీసులందరికీ ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లాలోని అన్ని పోలీస్ కార్యాలయాలు మరియు పోలీస్ స్టేషన్లలో ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గురువారం రోజు తమ కార్యాలయం నుంచి విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు.ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించుకొని,భవిష్యత్తులో నీటి కొరతను అధిగమించవచ్చుని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేసారు.భవిష్యత్ తరాలకు నీటి కొరత ఏర్పడకుండా వర్షపు నీటిని ఆదా చేసుకుంటూ ప్రజలందరూ బాధ్యతగా తమ నివాస ప్రదేశాలలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంకుడు గుంతల ఏర్పాటును ప్రతిష్టాత్మకంగా తీసుకుందని అన్నారు.ఇందులో భాగంగానే జిల్లా పోలీస్ కార్యాలయాల్లో మరియు పోలీస్ స్టేషన్ల ప్రాంగణాలలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకునే విధంగా అధికారులకు సూచించడం జరిగిందని తెలిపారు.





# అక్రమ ఫైనాన్స్, చిట్స్ నిర్వహిస్తున్న వ్యాపారుల ఇండ్లలో సోదాలు

మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :ఏసిపి కార్యాలయం ఖమ్మం 62 ఖాళీ బ్యాంక్ చెక్స్, 82 ప్రాంసరీ నోట్లు స్వాధీనం... ఆరుగురిపై కేసు నమోదు ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి నిబంధనలకు విరుద్ధంగా చిటీలు, ఫైనాన్స్/ గిరిగిరి వ్యాపారం నిర్వహిస్తున్న పలువురి ఇండ్లలో ఖమ్మం టౌన్ డివిజన్ పోలీసులు సోదాలు నిర్వహించినట్లు ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గురువారం నగరంలోని పాకబండ బజార్, టిన్జీవోస్ కాలనీ,వేణుగోపాలనగర్, పంపింగ్ వెల్ రోడ్డు,గాంధీనగర్, ఆల్లీపురం, కొత్తగూడెం, మంచుకొండ ప్రాంతాలలో నిబంధనలు విరుద్ధంగా నిర్వహిస్తున్న అనాధికార చిట్స్, అధిక వడ్డీలతో ప్రజలను పీడిస్తున్న ఫైనాన్స్/ గిరిగిరి వ్యాపారుల ఇండ్లలో ఏకకాలంలో 8 చోట్ల దాడులు నిర్వహించి తనిఖీలు చేసినట్లు తెలిపారు లక్షల



విలువ చేసే 62 ఖాళీ బ్యాంక్ చెక్స్, 82 ప్రాంసరీ నోట్లు, 12 చిట్టి బుక్స్ లభ్యమయ్యాయినట్లు తెలిపారు. చిట్ నిర్వహుకులు తమ కస్టమర్ల నుండి సేకరించిన డబ్బును చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేయడం, దౌర్జన్యాలు, దాడులు చేయడం వంటి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో నగరంలో అక్రమంగా నిర్వహిస్తున్న చిట్స్, ఫైనాన్స్ వ్యాపారుల ఇండ్లలో తనిఖీ చేసి ఆరుగురిలో అక్రమాలు జరుగుతున్నట్లు గుర్తించి వారిపై ఖమ్మం వన్ టౌన్ ,టూ టౌన్, ఖ?నపురం హవేలీ,రఘునాథపాలెం పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల అవసరాలను అసరగా తీసుకొని గిరిగిరి పేరుతో అధిక వడ్డీ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఏసీపీ హెచ్చరించారు. ఎవరైనా ఆనాధికార చిట్టిలు, అక్రమ ఫైనాన్స్ /గిరిగిరి నిర్వహిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు

# ఈ నెల 25 యూపీఎస్సీ సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్ష

- జిల్లా పరిధిలో 10 పరీక్షా కేంద్రాలు
-పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు
-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



మన ప్రజాప్రతినిధి / ఉమ్మడి వరంగల్ :యూపీఎస్సీ సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్- 2025 నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో మే 25 న జరగనున్న యూపీఎస్సీ సివిల్ సర్వీస్ పరీక్ష నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో చేయాల్సిన ఏర్పాట్ల పై అధికారులతో సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ యూపీఎస్సీ సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ కోసం హనుమకొండ జిల్లా పరిధిలో 10 పరీక్షా కేంద్రాలను కేటాయించడం జరిగిందన్నారు. పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షను 4141 మంది అభ్యర్థులు రాయనున్నట్లు పేర్కొన్నారు. ఈ పరీక్ష రెండు సెషన్లలో ఉంటుందన్నారు. మొదటి సెషన్ పరీక్ష మే 25న ఉదయం 9:30 నుండి 11:30 గంటల వరకు, రెండో సెషన్ లో పరీక్ష మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 4:30 గంటల వరకు ఉంటుందన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు 30 నిమిషాల ముందుగానే చేరుకోవాలన్నారు. ఉదయం 9 తర్వాత, మధ్యాహ్నం 2 గంటల తర్వాత పరీక్ష కేంద్రంలోనికి అనుమతించరని పేర్కొన్నారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డుతో పాటు అందులో పేర్కొన్న గుర్తింపు కార్డుల లో ఏదైన ఒక కార్డును వెంట తెచ్చుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవన్నారు. పరీక్ష కేంద్రానికి అడ్మిట్ కార్డు తో పాటు పెన్ను, పెన్సిల్ను వెంట తెచ్చుకోవాలన్నారు చేతి గడియారాలు కూడా అనుమతించబడవని అన్నారు. యుపిఎస్సి ప్రిలిమినరీ పరీక్షలు ఉన్న దృష్ట్యా పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ఉదయం 6 గంటల నుండి పరీక్ష పూర్తయ్యే వరకు అమల్లో ఉంటుందన్నారు.పరీక్ష కేంద్రాల చుట్టూ ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఒక ఏఎన్ఎం, ఆశా కార్యకర్తను అందు బాటులో ఉంచి అవసరార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అంద జేయాలన్నారు. యూపీఎస్సీ పరీక్షలను నిర్వహిస్తున్న దృష్ట్యా విద్యుత్ శాఖ అధికారులు నిరంతరాయంగా విద్యుత్తును సరఫరా చేయాలన్నారు. పరీక్ష నిర్వహించే రోజున ఆర్టీసీ బస్సులు ఉదయం 7 గంటల నుండి ప్రారంభమవుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, డీఈఓ వాసంతి, టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ ఈ మధు సూదన్ రావు, తహసీల్దార్లు, పరీక్షా కేంద్రాల సూపర్వైజర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు

# నేరస్థులను పట్టుకొవడం లో ఫింగర్ ప్రింట్ విభాగం పాత్ర కీలకం

మన ప్రజా ప్రతినిధి / ఉమ్మడి వరంగల్ :- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సంఘటన జరిగిన ప్రదేశంలో నేరస్థుల అనవాళ్ళను గుర్తించి వారిని పట్టుకొవడంలో ఫింగర్ ప్రింట్ విభాగం కీలకంగా పని చేస్తుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. రాష్ట్ర ఫింగర్ ప్రింట్ విభాగం మంజూరు చేసిన అత్యాధునిక పరికరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా స్టేషన్ సిబ్బందికి గురువారం అందజేశారు. దేశంలోనే తోలిసారిగా తెలంగాణ ఫింగర్ ప్రింట్ విభాగం అధ్వర్యంలో నూతనంగా ఆటోమెటెడ్ మల్టీ మోడల్ ఫ్రింగర్ ప్రింట్ ఐడెంటీఫికేషన్ సిస్టం పరిజ్ఞానాన్ని వినియోగించుకోని వ్రేలి ముద్రలతో పాటు నిందితులకు సంబందించిన కంటి కనుపాపలు, ముఖాలతో పాటు పాద ముద్రలను సేకరించి నూతన పరిజ్ఞానం ద్వారా వీటిని భద్రపర్చడం జరుగుతుంది. ఇందుకొసం ఫింగర్ ప్రింట్ విభాగం మొదట విడతగా తొమ్మిడి పోలీసు స్టేషన్లకు జారీచేసిన పరికరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్



సిబ్బందికి అందజేయడం జరిగింది. ఈ నూతన టెక్నాలజీ వినియోగంపై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఫింగర్ ప్రింట్ అధికారులు సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా నూతనంగా అందుబాటులోకి తీసుకవచ్చిన టెక్నాలజీని వినియోగించడంలో అధికారులు, సిబ్బంది నిష్ణాతులు కావాలని, స్టేషన్ అధికారులు సేకరించిన సమచారం ద్వారా నిందితులను గుర్తించడం చాలా సులభమవుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్య క్రమములో వరంగల్ పోలీస్ కమినరేట్ ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్లు రాజ్కుమార్, శ్రీధర్, రాజశేఖర్ పాల్గోన్నారు.

# కొమరవెల్లి మల్లన్న ఆలయ హుండీ లెక్కింపు



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం : గురువారము రోజున కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ హుండీ లెక్కింపును చేపట్టిన దేవస్థాన కార్యనిర్వహణాధికారి అన్నపూర్ణ.నలబై ఏనిమిది రోజుల హుండీ ఆదాయం ఈ విధంగా సమకూరినది, నగదు 90,09,170/-రూపాయలు,మిశ్రమ బంగారం 096 గ్రా??,మిశ్రమ వెండి 009కి?? 050గ్రాములు, విదేశీ కరెన్సీ 22 నోస్, మిశ్రమ బియ్యం-14 క్వింటాలు,ఈ హుండీ లెక్కింపు లో శివ రామ కృష్ణ భజన మండలి సేవ సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎస్ అన్నపూర్ణ , శ్రీమతి పి విజయలక్ష్మి ఇన్స్పెక్టర్ , దేవాదాయ శాఖ సిద్దిపేట డివిజన్ , ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి బుద్ధి శ్రీనివాస్ ,ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ధర్మకర్తలు కొప్పరపు జయ ప్రకాష్ రెడ్డి , లింగంపల్లి శ్రీనివాస్ , కాయిత మోహన్ రెడ్డి , వలాద్రి అంజి రెడ్డి ,పర్యవేక్షకులు సురేందర్ మరియు ఆలయ అర్చకులు , సిబ్బంది ,పోలీస్ సిబ్బంది , స్వర్ణకారుడు నర్సింహాచారి, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ స్థలాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :జిల్లాలో పలు అభివృద్ధి, నిర్మాణాల పనులకు అవసరమైన ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలంలో పర్యటించారు. ప్రభుత్వం చేపట్టే నూతన నిర్మాణాలకు స్థల సేకరణ కోసం పలు ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. టిటిడి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణం కోసం పువ్వాడ ఉదయ్ నగర్ గుట్ట పైకి ఎక్కి అనువైన స్థలం, రహదారికి మార్గాలను అధికారులతో కలిసి క్షేతస్థాయిలో పరిశీలించారు. జింకలతండా, పువ్వాడ ఉదయ్ నగర్ ల పూర్తిస్థాయి స్థలాల మ్యాప్ లను సిద్దం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట రఘునాథపాలెం తహసీల్దార్ లూథర్ విల్సన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు





# వర్షాకాలానికి ముందే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

మన ప్రజాప్రతినిధి // ఉమ్మడి వరంగల్ :-హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతంగా వర్షాలు పడక ముందే పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని గోదాంల వద్ద నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఇప్పటి వరకు చేపట్టిన ధాన్యం కొనుగోలు, ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ఎన్ని మిల్లులు ట్యాగ్ అయి ఉన్నాయి, ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలకు డబ్బులు జమా అవుతున్నాయా, ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఇంకా ఎన్ని గన్నీ బ్యాగులు ఉన్నాయి, ఒక్కో గన్ని బ్యాగుకు ఎంత ధర పడుతుందనే వివరాలను అధికారులు, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఇదే మండలం లోని వీర నారాయణ పూర్ లో తొలి విడత మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ గ్రామానికి చెందిన లబ్ధిదారులు సౌందర్య, సుశీల ఇండ్ల నిర్మాణానికి మెటీరియల్ను ఎక్కడినుండి తీసుకు వస్తున్నారు, ఇప్పటి వరకు ఇంటి నిర్మాణానికి ఎంత ఖర్చుయిందని, ఎప్పటి వరకు పూర్తి చేస్తారని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఒకే రేటు ప్రకారం చేస్తున్నారా లేదా అని లబ్ధి దారులతో మాట్లాడి కలెక్టర్ తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామంలో ఇప్పటి వరకు ఎన్ని ఇండ్లు బేస్ మెంట్ లెవెల్ వచ్చాయని, ఆ దశకు వచ్చిన వాటిని బిల్లు చెల్లింపు కోసం ఆన్లైన్ చేస్తున్నారా, ఈ గ్రామంలో ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయని, ఇంకా మొదలు పెట్టని ఇండ్లను ఎప్పటి నుండి ప్రారంభిస్తారని గృహ నిర్మాణ శాఖ డి ఈ సిద్ధార్థ నాయక్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. అనంతరం ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మీడియాతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ చివరి దశకు చేరుకుందని, జిల్లాలో ఇప్పటివరకు 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు దాదాపుగా 150 కోట్ల రూపాయలను చెల్లించినట్లు పేర్కొన్నారు. రెండు వారాలలో మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా వీర నారాయణపూర్ లో మొదటి దశలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. బేస్మెంట్ లెవెల్ పూర్తిచేసి ఆన్లైన్ అయిన ఇండ్ల నిర్మాణాల లబ్ధిదారులకు బిల్లు చెల్లించడం జరిగిందన్నారు. వివిధ మహిళా వీవో గ్రూపుల ద్వారా లబ్ధిదారులు బేస్మెంట్ లెవెల్ పూర్తి చేసుకునే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. మిగతావి కూడా త్వరలో ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఇన్చార్జి జిల్లా అదనపు కలెక్టర్ మేన శ్రీను, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కొమరయ్య, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఇతర అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.



# ప్రజాప్రతినిధి

దినపత్రిక

శుక్రవారం,మే 16 2025




## సంగారెడ్డి జిల్లా సదాశివాపేట మండలం సూరారం గ్రామంలో

## టేకురి రాజు బర్త్డే వేడుకలు ఘనంగా

సదాశివపేట మే 15 (ప్రజా ప్రతినిధి): అంబేద్కర్ యువజన సంఘం సభ్యుని యొక్క టేకురి రాజు బర్త్డే సెలబ్రేషన్ ఘనంగా వేడుకలు ఈ వేడుకలో రామకృష్ణ స్వప్న దత్తాత్రి ప్రభాకర్ సమీ సిద్ధన్న మోహన్ గౌడ్ అనిల్ కుమార్ శ్రీనివాస్ తాజోద్దీన్ ధనరాజ్ ఎస్సీ కాలనీ వార్డ్ మెంబర్ శ్రీనివాస్ ప్రవీణ్ మచ్చేందర్ శ్రీనివాస్ నాగరాజ్ నవాజ్ ప్రశాంత్ చిన్న అశోక్ నేపాల్ రాజు సూరారం గ్రామం అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఘనంగా వేడుకలు జరిపారు



## నిట్ వరంగల్ లో "ఏఐఓటీ మరియు దాని అనువర్తనాలు" పై

## జాతీయ ఇంటర్న్‌షిప్ కార్యక్రమం ప్రారంభం

మన ప్రజాప్రతినిధి / ఉమ్మడి వరంగల్ :నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) వరంగల్ లోని శిక్షణ మరియు అభ్యాస కేంద్రం (సెంటర్ ఫర్ ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ ఆధ్వర్యంలో "ఏఐఓటీ (కృత్రిమ మేధస్సు మరియు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్) మరియు దాని అనువర్తనాలు" అనే అంశం పై నెలరోజుల పాటు జరిగే జాతీయ స్థాయి ఇంటర్న్‌షిప్ మరియు సమగ్ర శిక్షణా కార్యక్రమం 2025 మే 15 నుండి జూన్ 15 వరకు నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమాన్ని నిట్ వరంగల్ డీన్ (ప్రణాళిక మరియు అభివృద్ధి) ప్రొఫెసర్ పి. రతీష్ కుమార్ ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమానికి రీసర్చ్ సెంటర్ ఇమారత్ (ఆర్ సి ఐ ), డి ఆర్ డి ఓ హైదరాబాద్ శాస్త్రవేత్తలు డా. జి. మల్లికార్జున రావు (సైంటిస్ట్, టెక్నాలజీ డైరెక్టర్) మరియు డా. కనికే శ్రీనివాసులు (సైంటిస్ట్, ప్రాజెక్ట్ డైరెక్టర్) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమ



నిర్వాహకులు మరియు సి టి యల్ అధిపతి ప్రొఫెసర్ టి. కిషోర్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ రతీష్ కుమార్ మాట్లాడుతూ, "ఈ ఇంటర్న్‌షిప్ కార్యక్రమం విద్యార్థులకు సాంకేతిక విజ్ఞానంతో పాటు ప్రాక్టికల్ స్కిల్స్‌ను అందించడానికి రూపు దిద్దుకుంది. ఇటువంటి శిక్షణల తోనే భవిష్యత్తు పౌరులను ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దవచ్చు" అని పేర్కొన్నారు. ప్రొఫెసర్ టి. కిషోర్ కుమార్ మాట్లాడుతూ, "ఈ కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా ప్రముఖ విద్యాసంస్థల నుండి కేవలం ఐదు రోజుల్లోనే 120 పైగా విద్యార్థులు నమోదు చేసుకోవడం ఎంతో ఉత్సాహదాయకం" అని తెలిపారు. నిపుణులైన బోధన సిబ్బంది ద్వారా లెక్చర్లతో పాటు ప్రాక్టికల్ సెషన్లు కూడా నిర్వహించబడతాయని చెప్పారు. ముఖ్య అతిథిగా డా. జి. మల్లికార్జున రావు "రక్షణ రంగంలో కృత్రిమ మేధస్సు యొక్క పాత్ర" పై కీలక ప్రసంగం చేశారు. ఆయన మాట్లాడుతూ, "ఏఐ ఆధారిత సాంకేతికతలు రక్షణ వ్యవస్థల్లో గణనీయమైన మార్పులు తీసుకువస్తున్నాయి. ఇవి నిర్ణయ ప్రక్రియను మెరుగు పరచడంలో, పని సామర్థ్యాన్ని పెంపొందించడం లో కీలక పాత్ర పోషిస్తున్నాయి. దేశ భద్రత కోసం ఏఐ వినియోగం తప్పనిసరిగా మారింది" అని అన్నారు. అలాగే డా. కనికే శ్రీనివాసులు విద్యార్థులను ఏఐఓటీ లోని విస్తృత అవకాశాలను అర్థం చేసుకుని, రక్షణ, వ్యవసాయం, స్మార్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి రంగాలలో తమ పాత్రను నిర్వర్తించేందుకు ప్రేరేపించారు.



## గ్రామ పంచాయతీలో పెద్ద ఎత్తున

## తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం

మన ప్రజాప్రతినిధి//దౌల్తాబాద్: దౌల్తాబాద్ మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రేపు ప్రతి పాఠశాలల్లోనూ లేదా గ్రామ పంచాయితీల్లో పెద్ద ఎత్తున తల్లిదండ్రుల ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించాలని మండల విద్యాధికారి గజ్జల కనకరాజు అన్నారు ప్రభుత్వ పాఠశాలలో యొక్క అడ్మిషన్లు జరగాలని దీనికి ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు బాగా కృషి చేయాలని సూచించారు అదేవిధంగా మండలంలోని విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టడం టైలరింగ్ సెంటర్ దగ్గరికి వెళ్లి మండల విద్యాధికారి పరిశీలించారు రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాటికి విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సిఆర్పి నగేష్, రాజు మండల వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు



## అమరవీరుల త్యాగం వృధా కానియ్యం




మన ప్రజాప్రతినిధి / ఉమ్మడి వరంగల్ :నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసేది కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి పేర్కొన్నారు. గురువారం హసన్ పర్తి మండల పరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో మండల సిపిఐ 14వ మహాసభ వస్కుల భరత్, సాంబరాజ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, బీసీ హక్కుల సాధన సమితి ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి, భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, బి కే ఎం యు జాతీయ కమిటీ సభ్యులు మోతే లింగారెడ్డి, హనుమకొండ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ రాజం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి మాట్లాడుతూ అమర వీరుల త్యాగాల స్ఫూర్తితో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చ గొడుతూ కులాలు మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. కమ్యూనిస్టు పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల పక్షాన ఉండి పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల సమస్యలపై బలమైన ఉద్యమాలు నిర్వహిస్తుందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేయడంతో పాటు సర్పంచులు గా ఎంపిటిసి లుగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. హసన్ పర్తి మండలం కేంద్రంలో 26, 27 తేదీల్లో జరుగు సిపిఐ జిల్లా 2 వ మహా సభలను విజయవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరు జ్యోతి, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి సంయుక్తంగా మాట్లాడుతూ దోపిడి, పేదరికం ఉన్నన్ని రోజులు కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని అన్నారు. ఆర్థిక అసమానతలు లేని సమాజం కోసం సిపిఐ రాజీలేని పోరాటం నిర్వహిస్తుందన్నారు. నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసేది కమ్యూనిస్టు పార్టీ అన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో వామపక్ష భావజాలాన్ని తుడిచి పెట్టాలనే దృష్ట్యా పన్నాగం తో కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులపై మిల్ట్రీ దాడులు చేస్తుందని అన్నారు. మావోయిస్టులపై దాడులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. నియోజక వర్గాల పునర్విజన్లో భాగంగా హసన్ పర్తి శాసనసభ నియోజక వర్గంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శిగా మెట్టు శ్యాంసుందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. షేక్ బాబు, జక్కుల సాంబరాజు గిన్నవరపు రాజు వస్కుల భరత్ పుట్ట రాజు కల్వచర్ల వెంకటేశ్వర్లు, నేదునూరి సాంబయ్య బిఎస్ఎన్ఎల్ రేణుకుంట్ల రాజయ్య దోమ మిథున, మంద జ్యోతి గడ్డం చంద్రమౌళి చెల్పూరి రాము భాష బోయిన కుమారస్వామి ఆర్టిసి, కొత్తగట్టు శ్యామ్, తోకల హంసారెడ్డి మంద స్వరూప మండల కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఎల్లాపూర్ గ్రామ కార్యదర్శిగా షేక్ బాబుతో పాటు 17 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కర్రె బిక్షపతి నేదునూరి రాజమౌళి, మోతే లింగారెడ్డి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి వస్కుల భరత్ సాంబరాజు ధోమ మిథున స్వరూప మంద జ్యోతి సుబ్బయ్య పల్లి మడిపల్లి వంగపాడు ఎల్లాపూర్ వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధితులకు ఎల్ఓసి అందజేసిన దుబ్బాక నియోజకవర్గం

## కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీ నివాసరెడ్డి

(ప్రజా ప్రతినిధి దౌల్తాబాద్ మండల రిపోర్టర్ బొల్లం రాజేష్) :ఈరోజు తేదీ 15/05/2025. దౌల్తాబాద్ రాయపోల్ మండల పరిధిలో ఈరోజు దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాసరెడ్డి వివిధ గ్రామాల %జవీ=ఖీ% లబ్ధిదారులకు %వీదీ=%. ఫంక్షన్ హాల్ హైమద్ నగర్ లో లబ్ధిదారులకు చెక్కులు పంపించడం జరిగింది . దౌల్తాబాద్ చెందిన వారి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు .మొత్తం లబ్ధిదారులకు.6,95,500. చెక్కులు పంపించడం జరిగింది.





అలాగే రాయపోలు మండలం లబ్ధిదారులకు4,75,000. రూపాయలు లబ్ధిదారులకు చెక్కులు ఇవ్వడం జరిగింది ఇందులో పాల్గొన్నవారు. దౌల్తాబాద్ మండల అధ్యక్షులు పడాల రాములు ఎస్సీ సెల్ అధ్యక్షులు బండారి లాలు ఉపాధ్యక్షులు మద్దెలస్వామి మల్లారెడ్డి రైతన్న మరియు రాయపోల్ మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లపల్లి కనకయ్య యాదవ్. రాయపోల్ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్ మండల్ సీనియర్ నాయకులు సత్తి గారి కిష్టారెడ్డి తిమ్మపల్లి మల్లేశం కమ్మరి శీను యువ నాయకులు దుర్గ ప్రసాద్ మహేష్ యాదవ్ తుడుం ప్రశాంత్ శీను వీరబోని యాదగిరి చందు యాదగిరి మల్లేశం మహిళలు లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## రక్తదానం చేద్దాం విలువైన ప్రాణాన్ని కాపాడుదాం

మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్ :డి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన షైక్ అనీఫ్ డి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ హుజూర్ నగర్ పట్టణానికి చెందిన కనక లక్ష్మి గారికి కాలు ఆపరేషన్ కొరకు ఏ బి పాజిటివ్ రక్తం అత్యవసరం కాగా వారి బంధువులు డి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్'గా నన్ను సంప్రదించగా వెంటనే స్పందించి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, ఉత్తమ్ సార్ సోషల్ మీడియా షైక్ అనీఫ్'కి ఫోన్ చేసి విషయం చెప్పడంతో వెంటనే స్పందించి నేనున్నానంటూ వచ్చి కోదాడ బ్లడ్ బ్యాంక్ వెళ్లి ఏ బి పాజిటివ్ బ్లడ్ ఇవ్వడం జరిగింది డి ఎస్ ఆర్ ట్రస్ట్ తరఫున, పేషేంట్ కుటుంబం తరుపున షైక్ అనీఫ్ గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు రక్తదానం చేయడమంటే మరొకరికి జీవితాన్నివ్వడమే అందరం రక్తదానం చేద్దాం... ప్రాణదాతలుగా మారుదాం రక్తదానం చేయండి.. లిప్రాణదాతలుకండి

